శ్రీ [illegible]

[illegible]

రెండవభాగము.

[illegible]

[illegible]ఖపట్టణజిల్లా, అనకాపల్లి వాసుండగు

బి. [illegible]జీదాసునిచే

[illegible]

ప్రకటనకర్త.

బి. [illegible]

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

డి. కే. పంత్ చే

ముద్రింపబడియె.

ఆరవ కూర్పు: 1,000 ప్రతులు.

Reprint.

1922.

Price Re. 0-6-0. వెల రూ 0-6-0.

పీఠిక

[illegible] !

[illegible] హరికథాసమ్యంబున సామాన్యుల చిత్తములు రంజిల్లునటులపిట్టి; [illegible] కీర్తనలు [illegible] వాటిని వ్రాసియిమ్మని పెక్కండ్రు బాధిం[illegible] [illegible] వ్రాసితిని.

విధేయుఁడు,

అనకాపల్లి. బీ. బాలాజీదాసు.

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు అనకాపల్లి విశాఖపట్నంజిల్లా బి. బాలాజీదాసు అంచుకో, అని వ్రాసిన వచ్చును.

1	కుశలవవిజయం	రు. 0-10-0
2	[illegible]మోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	జయప్రద లేక పురూరవ	0-8-0
5	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీమాహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాకరవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కర్ణానందదాయిని (పద్యములు)	0-6-0
14	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2వ భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-6-0
18	యామునాచార్యచరిత్ర. సొంత్యాన అబ్బాయిగారివిరచితము	0-6-0
19	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి	0-4-0
20	వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో	0-12-0
21	శశిరేఖా పరిణయము	0-8-0



శ్రీ

హరికథేతిహాసమంజరి.

కీర్తనలు.

బాలాజీదాసు విరచితము.



---

2. హిం॥ భైరవి—ఆదితాళము.

1 ఇంతనే వేడుకుంటి, తమ్మికంటి, దీనుఁడంటి, మొరవినుమంటి॥ ని॥
2 కంతుజనక, స్వాంతమునస్మ। రింతునయము పంతమేల సంతరించ
మంతనముర్యా, దుగ, నగ, పగ, తుగ జరాజునుగా, రవమునగా, చితి
వనిగ ॥ యిం ॥
3 సకల చరా చరవాస! సన్నుతవర దివిజేశ!
ప్రకటితమందహాస భక్తజనాధినివాస
రవిభాస జగదీశా! భవనాశ ॥ యింత ॥
4 హరవిధిపురందర స్మరవృక్షో। దర నరద్వైమా। తురనుత చక్ర
ధరాధరాధరధరాధరధర। విజితాసుర త్రిజగద్భాసురభజిత భూసు
ర బాలాజీ దాసార్చితచరణా భవతరణా శ్రితభరణా మితకరుణ॥
యింత ॥

2. హిం॥ భైరవి - ఆది.

1 గాలీ! నీవురాబోకుమ మాజోలికి చలి॥ గాలి॥

2 వాలాయముగవినుటకువచ్చిరి తాళమృదంగాదులతోడను, బీ. బా
లాజీదాసుఁడుసెప్పెడి, హరిసుద్దులు ప్రబుద్ధులుగలపెద్దలు ॥ గాలి॥
3 హాటకాంబరుని మేటికథవినక । ఘాటిగమన్మథకూటాసక్తిని
బోటులకౌఁగిటనూటిగజేరెడి నీటుగాండ్రున్నచోటికిబోచలి॥ గాలి॥

3. సువ్విపాట.

1 సువ్వీరార సుందరాంగ సువ్వీధీర సుగుణసాంద్ర
సువ్వీసీతారామచంద్ర సువ్వీలాలీ॥ సువ్వీ॥
2 సంసారమనునట్టి సాగరంబులోనబెట్టి
హింసబెట్ట తగదునీకు కంసమర్దనా॥ సువ్వీ॥
3 ఆసించియున్నాను వాసుదేవా ! బాలాజీ
దాసపోష దోషనాశ దశవేషా॥ సువ్వీ॥

4. దంపుళ్ళపాట.

1 హుం, హుం, హుం, హుం, హుం, హుం.
2 వల్లభుడిలుసొచ్చి వేడి । నీళ్ళుబెట్టు లచ్చి యన
నీళ్ళకేమి ముందునా । కాళ్ళుబట్టుమంగు॥ హుం॥
3 అత్తనన్ను దిట్టినట్టు । లైన బీటబట్టి
నెత్తిమీఁద గొడుదు వట్టి । నిందలుపైబెడుదు హుం॥
ెధివచ్చి భిక్షమిమ్మనియడిగినఁ దత్క్షణ
ని వెంటదరుముదు ర ! క్షిత బాలాజీ ! స్థిరము॥ హుం॥

5. నాటకురంజి.

గతివచ్చెనే దమ్మిడి ని । న్నెట్లువిడిచియుందునే దమ్మిడి॥ ఎం॥
వేగతిదమ్మిడి ని। న్నెన్నదరమేమానవులకుదమ్మిడి॥ ఎం॥
మీఁదవేసి । సంతలంటదిరిగి మంచి
ంచితి దమ్మిడీ ఆహా ! యెం॥

4 హెచ్చుపడిని పుచ్చుకొని।పిచ్చసేరుగిద్దలతో
నిచ్చి నిన్నుగొంటినే దమ్మిడి అయ్యో॥ యెంత॥
5 వన్నెకాండ్రు వచ్చిమంచి। హొన్నునడుగ తప్పుత్రాసు
బన్ని నిన్ను గొంటినే దమ్మిడి ఆహా॥ యెం॥
6 వాసివిహార బాలాజీ। దాసులైన నీమీఁద
నాసవిడువ లేరుగదా దమ్మిడి యయ్యో॥ యెం॥

6. లక్ష్మి, గౌరీ సంవాదము.

భైరవి-రూపకము.

ల-భిక్షుకుఁడెటకునరుదెంచెనో। తత్త్వంబుదెల్పు శాంభవీ!
గౌ-అక్షయపాత్రఁజేతఁబూని శ్రీబలి। యాగస్థలికిని వైష్ణవీ!
ల-నటుఁడెచ్చటికినరు దెంచెనో - చటుకునదెల్పు శాంభవీ!
గౌ- తటుకున నతఁడేగెను శ్రీబృం। దావనమునకు వైష్ణవీ!
ల-ఇచ్చటవృద్ధ వృషభముండవలె - నెచ్చటికేగె నెశాంభవీ!
గౌ-పచ్చికమేపింప దోకొనిచనె గో-పాలుఁడు దానిని వైష్ణవీ!
ల-లేడిపిల్ల యిచ్చటనుండవలె! లేనిహేతువేమె శాంభవీ!
గౌ-లేడిని నేనెఱుఁగ పందిని నేనెఱుఁగ। పోడిమిగావిను వైష్ణవీ!
ల-తనరగ బాలాజీదాసునేలిన నీ। ధవుఁడెంతగడసరి శాంభవీ!
గౌ-అనియనిపించుకొనుటలత్తా। నీస్వభావమనుమాటవినలేదా వైష్ణవీ॥

7. చంపకార్థము- ఆది.

1 నయమున చిన్నప్రాయమున నల్లనిచీమలుప్రాఁకుచుండగా
భయమునజూచి బూచియని పల్కుచుబల్కుచు రానురానుయీ
వయసు వసంతకాలగతి వర్ధిల్లగను జ్ఞానకుజాతమును॥ వర్థి ॥
2 ఆశయు నెడిచీడపురుగుదాని। నాశ్రయించి కఱచును తుదవిఱచును

౩ కనుక బాలాజీదాసునిబ్రోచిన గరుడగమనుదలచుచున్ సత్యాశ
మనమున నెంచని మనుజుఁడు త్వరితగ । తినిపరసౌఖ్యమందు ॥ఏ॥

8. గడుసు పెండ్లము.


ఝుంఝూంటి—ఆదితాళము.

నీకేల యీగండుతనము, మగడ॥ నీకే॥
టీకు, టాకు, జూపిన । నాకేమిఘనము ॥ నీకే॥
పున్నమ్మగారి యాచిన్నసూరిమగఁడు
పున్నయ్యయెంతో మంచివాడు, దాని
పున్నముకొద్ది దొరికినాడు, నగ
లెన్నెన్ని చేయించినాడు, ఊర
కున్నదానేవండుతాడు, దాని
కన్నముబెట్టుతాడు । తిన్నాకుదీసుతాడు ॥ నీకే॥
తెల్లవారగలేచి యిల్లుగుమ్మములూడ్చి
కల్లాపుతాజల్లుతాడు, ముగ్గు
లెల్లతానేబెట్టుతాడు, పెరుగు
చల్లపాలుదెచ్చుతాడు, కడవ
నీళ్ళుకాచియిచ్చుతాడు, దాని
యొళ్లెల్లబట్టుతాడు । పిల్లలనుదీసుతాడు॥ నీకే॥

9 అమాయకపుభర్త

ఏలోపముజేసినానె, నీ కేలో॥
బాలా! నిందించుటమేలా గుణశీల॥ ఏలో॥
వీరాగాళ్ళపైవెన్నమెత్తి మెల్లగారాచి
బాగమెటికెలువిరువలేదా? నీ
సోగకురులుదువ్వలేదా? పంకా

లాగి నిద్దురబుచ్చలేదా? యను
రాగమ్మునదుండలేదా ? నీ
వాగుమన్న చోట నాగుచుంటిగద ॥ యేలో॥
కాఫినీళ్లుగాచి తీపిహాల్వాజేసి
నీపొట్టనింపుటలేదా ? నిన్న
త్రోపుచీరకొనలేదా? నగల
రేపు నేఛర్మాయించెద నాపై
గోపించుటిదిమర్యాద యోసి
నీపుణ్యముంటుంది నాపరువుదీయకె ॥ యేలో



కోడి పాట.

10. ఝుంఝూటి—ఆదితాళము.

కోడి నాకోడి నీ । వేడకేగితివో ముద్దు ॥ కోడి ॥
పాడుపందెముగట్టి । యల । వానిపొట్టజెట్టి తి ॥ కోడి ॥
నూజివీడునుంచి, బల్ మోజుతోగ్రహించి
రోజుతవుడుదినిపించి । గాజుకాయవలెబెంచి, తి ॥ కోడి ॥
అందమైన యారె, నీ । క్రిందిచూపుతీరె
మందు పరువుబోయె, పరి । పందికిజయమాయె ॥ కోడి ॥
వందలాదినిచ్చి, ని । న్నిందుగొనితెచ్చి, తి
పందెగాళ్ళుమెచ్చి, పైపందెమిడినొచ్చి, రి ॥ కోడి ॥
బొడ్డుముల్లెలాగి, మంచి । బుడ్డిసారాత్రాగి, హై
రోడ్డుమీాదజోగి, పోలీస్ । దుడ్డుపోటుకాగి, తి ॥ కోడి ॥

11. నాదనామక్రియ—ఆదితాళము.

అన్నె - అన్నె
కరకంచు చీరమేన । గట్టితే చిన్నదాన
గరితమిన్నలలోన । నెరనీటుగనుందువు చాన అన్నె ॥

నారీ పదునారువూర । నల్లబొత్తంచుచీర
కీరవాణి యిచ్చెద । కృపనింపుమానామీద ॥ అన్న ॥

1. పీల్వా—త్ర్యశ్రగతి.

1 ఓడవెళ్ళిపోవుచున్నది సామి ! ॥ యో॥
2 త్రాడుబట్టి లాగకుండ । నేడుగాలి చాపతోడ ॥ నో ॥
3 మచ్చికతో మున్నిటాను । జొచ్చినాల్గు పొత్తములల
దెచ్చి బాపనయ్య । కిచ్చినట్టి లచ్చిదొరా ! ॥ యో॥
4 వేలుపులు రక్కసులు । పాలకడలిలో గొండ
నోలిదఱువ క్రిందదా । బేలయ్యున్న తండ్రి ॥ యో॥
5 పందరక్కసుండు నేల । నందిచాప జుట్టనడవి
పంది వాలకమున వాని । బొందె జీల్చినట్టి సామి ॥ యో॥
6 తడయక గొడుకునకు దుడుకు । లిడెడి నల్ల గుడుచువాని
జడలమెకంబై గోటనె గడ । తేర్చిన నాతండ్రి ॥ యో॥
7 మట్టిని మూడడుగు లిచ్చి । నట్టివాని నెత్తినడుగు
బెట్టినేల క్రిందకడచి । నట్టి పొట్టి బాపనయ్య ॥ యో॥
8 బంటులైన రాచవారి । నొంటిగొడపి వారితలలు
మంటికి మింటికి మొట్లుగ । నంటించిన నాతండ్రి ॥ యో॥
9 రాచరచ్చ ఎదుమజొచ్చి । బూచులదొర వింటినెత్తి
రాచచిన్న దానికేలు । జూచిపట్టి నట్టిసామి ॥ యో॥
10 గొల్లవారి యిండ్లలోన । చల్లపాలు ద్రావియాడు
పిల్లలదరి జేరివారి । కల్లరలిడు నల్లనయ్య ॥ యో॥
11 పన్నుగనీ నేలమీద । నున్నవారి మంచిచెడ్డ
లన్నియు గన్నులజూచుచు । మిన్నకున్న మొండిదొర ॥ యో
12 సత్తెమువిడనాడి సొత్తు । గుత్తముగ గూర్పరాచ
మొత్తము నొత్తుట కొఱకై । తత్తడికా నున్నతండ్రి ! ॥ యో॥

రెయిలు పాట.

13. హిం. తోడి—మిశ్రగతి.

1 బండిరా రెయిలు బండిరా సామి ॥బండి॥

2 బండిరాఁ షట్చక్రములతో । నుండురా, యిరుతట్ల దివ్వెలు
రెండురా, నడనెత్తి వెలుఁగొక । టుండు నాపోజ్యోతిరీతిగ ॥బం॥

3 ఒక్క అఱలో చల్లనీళ్ళుండుఁ నరసిచూడఁగ మఱి
యొక్క అఱలో వేడినీళ్లుండు, తన్మధ్య ననలుడు
దక్కఁగమితో బొగ్గుతోనుండు, నడనెత్తి పైపైఁగ
మిక్కుటంబుగ బైకెగయుచుండు
పక్కపక్కలకు బోకుండ । నక్కడక్కడ నీరుద్రావుచు
నొక్కపూటకు నూరుకోసులు । పక్కివలె పరుగిడుచునుండు॥బండి॥

4 రొక్కమిడి టిక్కట్లు గొనకుండ, నెవ్వారినైన
నెక్కనీయరు వారుగనకుండ, యెక్కిననే వారిని
చెక్కజేసి పైకమును బిండ, దీసికొని వారు
బుక్కులో జూపింత్రు విడకుండ, నెవరైననీయక
చిక్కబెట్టిన సట్టివారి ♦ నెక్కడికి బోనీయకుండ
నక్కడే పోలీసువారికి ♦ నప్పగింతురు తక్షణంబు ॥బండి॥

14. కమాచి—రూపకము.

1 Dear come near kindly see me little cool me
my " Dear"

2 Hear I don't hurt you on any occasion
Yet alo! why are you going in passion? "Dear"

3 I shall not forget you my lovely dear how often I told you my lady. Yet alo! how is that you seem to be sad and sorry, you have not ornamented your body. Your heart and my heart should not at all vary, then what

for passion is growing so weary, why do you steal my mind and carry? who have given you the grounds to be sorry? "Dear."

A. V. Narayana Rao, B. A., Coconada.

15. కమాచి — ఆదితాళము.

1 Omnipotent and the omniscient and the
Omnipresent Him we always should obey "The one"
2 Honorable Creator assembled we should adore
Him God evading even high minds prevading
"The one"
3 His one career there is none say here sure
Whole of His history "is full of much mystery"The one"
4 Full loved by us children be loved to His well drawn
forgives and paternally gives bliss eternal "The one"

శిష్యురాలితో గూడ నెంచిన గురువు యెలుగుబంటిచే దెబ్బలుతినుచు

16. కళ్యాణి - ఆదితాళము.

బ్రా—తలుపు వేగ తీయుమా ముసలమ్మ అయ్యో ||త||
పొలతిమిన్న గాదు పెద్ద । యెలుగుబంటి జుమ్మా ||తలు||
ము—నంగనాచి వంగముల్లు లేవయ్యా ||నంగ||
అంగనామణితో స । య్యాటలాడి రావయ్యా ||నంగ||
బ్రా—అబ్బదీని గోరులెంత పెద్దవి
గొబ్బున నదిగొట్టమేన గ్రుచ్చుకొనుచున్నవి ||తలు||
ము—ఇంత కల్లలాడ మీకు చెల్లునా
చింతపిక్కవంటి రాచ। చిన్నదాని చెంతనుండి ||యిం||
బ్రా—దండమిడెద వేగ రమ్మా ముసలమ్మ
కండలూడదీసి ప్రాణము కబళించుచున్నది ||తెలు||
ము—దండమిడెదననుట మీకు న్యాయమా
దొండపండువంటి తనయుండుగల్గు నమ్మ రమ్మ ||నంగ||

చాటు.

17. ఝంఝూటి—ఆదితాళము.

అయ్యాకో య్యోడవో రయ్యా॥
తొయ్యాలిపరాయిదిగాదు । తో బుట్టువుకూతుర్రో॥ అ॥
ఇకగుపొరుగువారిమాట । లెన్నడు చెవిని బెట్టకురో॥ అ॥
ఈ తుజోసుగలదని । యింతదూరము జెప్పితిరో॥ అ॥
చిట్టెమ్మెక్కిన రబ్బరుబండి । సీలజారిపోయింది॥ అ॥
చీలజారిపోయినగాని । బాలకుఫర్వా లేదురో॥ అ॥
కురుచ మొక్కలపీటవంటి । కుందనాయుడుకూతుర్రో అ॥
ఇటుంచినలువది యటుంచినలువది । యెనుబదిరూకలుపోయినగాని
యిల్లునిండిన పెళ్ళాంరో॥ అయ్యా॥

పాపట్ల కాంతయ్యగారు.

18. పీల్వా—ఆదితాళము,

1 ఎంత మోహమ్ గే నీకి సెయ్యొత్తి మొక్కాల కనకాంగీ !॥ యెం॥
2 ఇంతఫికర్ లేకమాకి గొంతుకోసినావుగే కనకాంగీ ॥ యెం॥
3 మాకివుంచింది రాణిపారా । మామీద బెడితివి తమ్మన్కిపార
రాణికంటె నీచేయెక్వ నీకిమొక్కాల కనకాంగీ॥ యెం॥
4 ప్రేమల్కిసూపించి ముద్దుల్కితినిపించి
పిస్తోల్కిసూపించి పోయిందిప్యారి
నమ్మఖరాంలో భోగవోల్కి నమ్మకూడ్దండి, యాక్ థు॥ యెం॥
5 ఆస్కినీమీద తల్గిందిశానా । ఆన్కినాకిభి చేసినావుదివాన
కోన్కితయ్యార్ జేసిసికి లోస్కిపోయినావుగే కనకాంగీ॥ యెం॥

19. గజల్—రూపకము.

1 ఆషక్కు, ఛోడ్కె కాబెకు, జానేసె, కుచ్, నహి
యహాం, పర్, మేరియార్కు, కాబా బనాయింగె॥ ఆషక్॥
2 బయితుల్, సనమ్కు ఛోడ్కె, క్యా, కాబ, జాయింగీ
వహాంబి, వొహి, సనమ్ హుయితో,మూ, క్యా, దిఖాయింగె॥ఆషక్॥

3 జోషే, దినోమె, హామ్, కబి, అపనేజో, ఆయింగె
సుజనూ, బనింగె, హం, తుజె, లయిలీ, బనాయింగె॥ ఆమక్॥
4 వోరిష్కా, గుల్ జో, బాగమె, తమరీప్, లాయింగె,
బుల్ బుల్, కరింగె, షౌరతు, గుల్ ఖార్, బనాయింగె॥ ఆమక్॥

20. బేహాగ్—ఆది.

1 క్యాబోలుమ్, సఖీకా, కుప్సూరత్, మై॥ క్యా॥
2 పూరవ, పశ్చిమ, వుత్తర, దఃక్షిన, డిల్లి, షహర్, ఫిర్కే, దేఖా,
హు, మై॥ క్యా॥
3 రంభా, యూర్వసి, రామ్యా సతీ, రతి, యేరామాకుసమానన హి॥
4 బనపంకజతోయ తటాకగిరే। సారంగఅరణ్య అరణ్యఫిరే
మృగరాజగిరికుహారే విహారే! గజరాజదశోదిశవాసకరే
ముఖలోచన, లంక, పయోధర। ప్యారికెదేఖీసబీమనమాహిడరె
బినమానజుపానిపయానకరె। అధవాకహె దూరహిజాయపరె॥

వేసవి వర్ణనము.

21 హిం. భైరవి—త్ర్యశ్రగతి.

1 చెలరేగకేయుక్క నీ। తలబట్టి చలినెక్క
తలపకుమాచిట్ట నిను। దరుము విసరుకట్ట॥
2 అనుసరించకెనల్లి నిన్నట్టెమింగు బల్లి
ననుదాఁకకే యీాగ నిను। బనసజిగటలాగ॥
3 పగబూనకే చీమ నిన్ను। బట్టి నేలపాము
పొగరెందుకే దోమ నిను। బొాగజంపును జుమ॥
4 ఎగరకుమాధూళియి। ల్లిదిగోవర్షాళి
మెగరకె మెంగిలాకని। న్నెండుకుక్కపీక॥

22. పీల్వా—రూపకము.

1 ఎందుకురాపెళ్ళి యెందఁకురా!॥ యెం॥
2 అందగత్తెగ। య్యాళి పెండ్లమయిన
అద్దాని మూరెట్టి। పెద్దమగండయిన॥ నెం॥

3 నీరసించి లేవ । నేరకశంకించి
కోరచూపులుజూచి । గ్రుక్కెళ్ళు గ్రమింగుటల ॥ కెం ॥
4 వండితిననిబిల్వ । నుండ నలుపుతావు
పిండము దింటావు । పండుకొని లేవలే ॥ వెం ॥
5 పుట్టతల ముగ్గు । బుట్టవలె నెరసి
నట్టేట నున్నట్టి । నావ వంటివాని ॥ కెందు ॥

23. సావేరి—ఆది.

1 చెల్లెబో చిన్నతనముననున్న యల్పసంతుష్టి ॥ చె ॥
3 గుల్లలు మూటలుముల్లెలు పర । వళ్ళు వెన్నెలమళ్ళు
నవ్వునోళ్ళు చిప్పచిప్పగోళ్ళు బొమ్మ । రిళ్ళుగుజ్జనగూళ్ళాట ॥ చెల్లె ॥

24. శీల్వా—ఆది.

1 భామామణులపొంగు గుణ । ధాములుగన రెందు ధన ॥
2 పామరులకువిందు । పరమార్థమునకు బందు ధన॥ భా॥
3 అంగిటనమృతంబు మఱి । నాత్మలోవిషంబు వా
రాంగనసంగంబు మోక్షార్థికిభంగంబు ॥ భా॥
5 మొగముజూడవింపు దాని । మూతివిప్పినకంపు
ముసుగులోనసొంపు దాని । ముట్టిన మఱిచంపు॥ భా॥

15. బిళహరి—ఆదితాళము.

1 తెగనీల్లకెపొగచుట్ట నీ । సొగసెల్ల తగలబెట్ట ॥ తెగ ॥
2 తగనికంపు ఛీపొమ్మని మగలను । మగువలచేదిట్టించెదవింక ॥ తెగ॥
3 వినవే డబ్బెక్కువవ్యయమాట । విబుధాళులలోపల వెలియాట
మొనుబదిసారులు దాహంబాట । మొట్టని పెదవులు మసిబొగ్గాట
ఘనులసభాస్థలి నపూజ్యమాట । కట్టుబట్టలెల్లదగ్ధమాట
తినునప్పుడరుచిగల్గి నుమియుట । దీనజనులనైన దేవిరించుట
ఘనుడగుశ్రీనందివాడ జ । గన్నాధరావునేలిన శ్రీహరి
గుణకథనంబాలకింపవచ్చిన । కోవిదులిటనుండిరి ఛీఛీపో॥ తెగ॥

26. చాటుధార - ధన్యాశి - ఆదితాళము

1 పొయ్యేటప్పుడు వెంటనురాదోక । పుచ్చినవక్కైన॥ పో॥
2 వెయ్యారులు దాచుకొనెదరర్థుల । కియ్యని లోభులకునయ్యయ్యయ్యో
3 ఇచ్చినమాత్రంబున దైవంబిడు । హెచ్చడిగినరాదు
వచ్చినపుడు మనవెంటనేమయిన । దెచ్చుకొనుటలేదు
ఇచ్చుటనార్జించిన ధనమెచ్చటి । కెత్తుకపోయెదరయ్యయ్యో॥ పో॥
4 తనురక్షణకై మూలమూలలను । ధనమునుదాచెదరు
తనయులు దారాదులు స్థిరమని డెం । దమ్మునదలచెదరు
తనవారెక్కడ తానెక్కడ యీ । తనువునెడబాసి జీవుడుపంటిరిగ॥

27. తోడి - త్రిపుట.

ఇందుకా పంచాంగము చెప్పిన । దిన్నాళ్ళనుసరించి॥ యిం॥
2 కందువలాడేది కడకుదెలిసితె । కాశికిబోయివత్తుగదెవిర్ధయు రాల॥
3 ఎద్దుతాకట్టుబెట్టిము ద్దెటెంటికి నిలువు
టద్దము తెచ్చినది పెద్దలబుణమటె
కద్దటె సీ—కంచిగరుడసేవ
ముద్దుబెట్టమంటె—డుచుకొనియెద॥ విందు॥
5 వరలక్ష్మీవ్రతమన్న । నొకయిల్లుతెగనమ్మి
యిరుచెల్వెరుగకుండ । నిచ్చిన కులకలేద
గురు—మీద । గోరులుంచెదనన్న
తిరిగిచూచిచేయి । మరుగుజేసికొనియెద॥ విం॥

మ. ఆ. నారాయణదాస విరచితము, విజయనగరం.

26. నానక్—నాదనామక్రియా—చతురశ్రగతి.

1 శ్రీకృష్ణునినామామృతపానము । జేసిబ్రతుకుడన్న భక్తిని
జేకొనిమనుడన్న, ముక్తిని । గైకొననగునన్న, యీ
లోకమందతని గొల్చినవారికి । శోకములేదన్న,
యిహపరలోకసౌఖ్యమన్న । విన్న॥ శ్రీ॥

2 అన్నలార ! హరి దేవకికడుపున జన్మికొమరుడైబుట్టి దా
నున్నచోటువెడబెట్టి నందుని । చిన్నిపెంపకపుపట్టి రక్కసి
చన్నుగుడిచి జమునింటికులాముగ
మున్నెయంపకము బెట్టిముద్దుల । మూటగట్టితొల్దొట్టియట్టె॥ శ్రీ॥

3 బొమ్మదేవరను బుట్టించినతన । బొడ్డుతమ్మికొకగుడ్డయడ్డుగ
గ్రమ్మగపొత్తిట బిడ్డడైతన । యమ్మకునయ్యకు దొడ్డసంతస
మువ్మడిగాని త్రైమ్మనుపల్పుచు । నూసులుసెప్పదొడంగెఁబిలిచిన
నెమ్మినిజూడగడంగెఁ ఛీఛీ । పొమ్మనవవ్వుచునుండెఁ యశో
దమ్మకు భాగ్యమువండెఁ దానుండఁ ॥ శ్రీ॥

4 మొలకనగవుతో ముద్దుమొగముతో
తలిరుమోవి కెంజిగితో నొసటను
వెలయుకురులు నిగనిగతో బుగ్గను
చెలగుచుక్క ధగధగతో యడుగుల
తలిరులందు తేనియగా గంగను । దాల్చుతండ్రి తనయమ్మ వుడిసెడు
జలమును తనపై జిమ్మస్నానము । సలిపినాడు వేగమ్మయట్టి॥ శ్రీ

5 ధరణికి నభయంబిచ్చు తెఱంగున । దాబోరిగిలంబొచ్చెఁ శకటా
సురుని జముపురికిబుచ్చెఁ దేవని।కరమయ్యెదిగని మెచ్చెఁ నందుని
గరితయులరి చన్నిచ్చెఁ దన్నుఁ
బరమునకుంగొనిపోవనాతృణా । సురునిజంపి దిగివచ్చెఁ నానా
టరహిబెఱుగుచునచ్చెఁ గనుసం।దరికిన స్మృతము హెచ్చెఁ బుచ్చి॥

6 అందముగాబంగారుతాయితులు । సందిటపైగనుపింపశిరము
నందు తురాయిచలింప నాసిక । యందు బులాకినటింప యడుగుల
నందెలు ఘల్రవణింపయురము
నందలపులిగోరులపతకముదెస । లందున నిగనిగనింపదేవుని
నందనునిగభావింప తల్లికి । ముంగటినోముఫలింప మన
మందరము దరియింప నడిచిన॥ శ్రీ॥

7 జీవులకందరికన్నము బెట్టిన । దేవుండన్నము ముట్టని
ల్లావలకుం బరువెట్టె నను।రావళివేంబడగొట్టెఁ పిల్లన

గ్రోవినితనచేబట్టె స
న్నా వద్దుర మన్నేల దినెదవన । నమ్మరుమోహమున నట్టె లో
కావళులంజూపెట్టె నాగడ । మీవరుసనుసమకట్టె మన
దేవుండీటులగన్పట్టెనట్టి॥ శ్రీ॥

బాలాజీదాస విరచితము.

కపోతవాక్యములు.

ఉ. గువ్వలు రెండు కూఁతునకు గొబ్బున బెండిలిసేయనెంచి బల్
యావన రూపధైర్య వినయంబులుగల్గు కపోతపోతము
న్దవ్వులనుండి దోకొని ముదంబున యత్నముఁ జేయుచుండఁగా
చివ్వున వేటకాఁడలుగుచే మగపక్షిని ద్రుంచ నత్తఱిన్.

బలహంసరాగము - త్రిశ్రలఘువు

1 అయ్యయ్యో నాకెట్లుజతగూడు, నాసగొన్నవాడు
చయ్యననాకిటులపద్మా, సనుఁడువ్రాసినాడు॥ అ॥
2 యేపుమీర వేటకాఁడు, యిచ్చటికరుదెంచెనా
పాపమనుచు నెంచకనీ, ప్రాణములుద్రుంచెనా॥ అ॥
3 ధవుఁడులేని విభవమేల, తనువదేలముందు
పవనసఖునితోడ గలిసి, పరముఁ గనుగొందు॥ అ॥
4 అని॥ కృపీటయోనిని యింధనములందుబెట్టి
వినయంబున ఱెక్కలచే, వీచుచుండ నట్టి॥ అ॥
5 తఱి తలిదండ్రులును, రాగఁ, దద్విధంబు దెల్పి॥
పరిపాలిత బాలాజీ, పయి హృదయమునిల్పి॥ అ॥

వ. యుండనంత తల్లి కూఁతుంజూచి.

ఉ. అమ్మకచెల్ల నీతనువు నగ్నికిదత్తముఁ జేయ నేల సూ
త్రమ్మువ్రియుండు నీదగుగళంబునగట్టమి దప్పు లేదు రా
రమ్మిక రూపయవ్వన విలాసముగల్గిన వానిదెచ్చి నీ
కిమ్మగ బెండ్లిఁజేతునని యిచ్చకమాడిన దానిజూచితాన్.

కమాచిరాగం-ఆదితాళము

నాతిరో నీవీతీరునబల్కనీతియె వో॥ నా॥

2 మాతరో విధాత వ్రాయు వ్రాత కేమందు గుణవ్రాత॥ నా॥
3 ఎప్పుడైతె నాహృదయము తనయం దొప్పినదో యప్పుడెవా
నికినే దప్పక సతినైతిని సుగుణాలకుప్ప, ఇదిటప్పాగాదప్పా॥ నా॥
4 తనువశాశ్వతము గావున బాలాజిని బ్రోచిన పరమేశుని సత్కృప
గనుట జన్మసాఫల్యము కపోతకిశోరమా, ధృత యశోరమా॥
రో ॥నా॥

క. అని తెల్పియాకపోతము
ననలములో నురికి మోక్షమందెనుగాన
న్వనితలు భర్తను దైవము
గనుదలఁచి నటింపఁ బరము గందురు జగతిన్.

వ. రెండు గువ్వలు పిల్లల మేతకై వచ్చి వేఱొకచెట్టున గూర్చుని యుండ నంత వానిఁ జంప నెంచి వ్యాధుండు క్రింద బాణము గురి జూచుచున్నంత పయిని డేగయాడ నంత నాడుగువ్వ మగగువ్వం జూచి,

ఉ. అక్కట డేగ మింటిపై నాడుచునున్నది క్రిందఁజూడఁగాఁ
బక్కన వేటకాఁడు తన బాణముచే గురిఁజూచుచుండెనో
చక్కనివల్లభా! మనకు చాలప్రమాదము వచ్చె నయ్యయో
రెక్కలురావుపిల్లలకు రేపటినుండియు మేఁతలేమిచేఁ
బొక్కుచుగూఁటిలో నగసిపోవఁగ నేరవు తల్లిమేఁతనే
దిక్కన దెచ్చెనో యనుచు దీనతఁజూచుచునుండు నిప్పుడే
ప్రక్కనుబోదమన్నను యుపాయముదోఁచద నంగ గ్రక్కున
న్మక్కువపక్షి దానిఁగని మాధురివాక్తతితోడ నిట్లనున్

మాయామాళవగౌళ - రూపకం

అందకాడబంగారుమామ యను వర్ణమెట్టు.

కందువులకు మేంతలేదని డెందమున గుందు చేల
నందరికాధారుఁ డయినట్టిఁ యో యిందువదన కుందరదన
మందరాద్రి ధరుండుండఁగ॥ కం ॥

2 పుట్టినజీవరాసులెల్ల । గిట్టునని కోవిదులు
గట్టిగ బల్కిన వినలేదా, యో । చిట్టిపిల్ల, వట్టికల్ల
లట్టిదానికి నాశ లేలనే॥ కం॥

3 యీపుడమిలో బాలాజి । నేపుమీరఁ బ్రోచినట్టి
శ్రీపతి మనపాలనుండిన, నో। కాపరి, కడుచూపరీ,యీ
యాపదలెన్నైన నడుగునె ॥కందువులను॥

వ. అని యిటుల నాడగువ్వతో దెల్ప నంత సంతసించి భగవంతుని
గూర్చి,

హిందూస్తానిభైరవి—ఆదితాళము.

దేవరా కావరారా ॥దేవ॥

2 స్థావరజంగమాదులకు గతినీవేరా సుస్వభావరారా॥ దేవ॥

3 శ్రీవరా, నీసేవసద్గతికి । త్రోవరా, విపదాంబురాసికి
నావరా, పాపాంధమునకు మెఱపు । తీవరా, నతసుధీవరా, రా॥ దే॥

4 పీవర, గ్రాహాంబునరిచే । గావర, మడంచి కరిని
తీవరా, నన్నేలిన థా । శ్రీవరా, నాకేవరారా॥ దేవ॥

5 యీవరా, వనిలోన బాలా । జీవరాశి నిచ్చినట్టి
శ్రీవరా, హరిరూపార్చితనగ । జావరపదరాజీవరారా॥ దే॥

వ. అని యిటుల,

ముఖారి—త్ర్యశ్రలఘువు.

పరమేశుని గువ్వలు గడు ప్రార్థన జేయు । సర్పము వ్యాధునిడాయ నంబరమున నాడెడు డేగకు బాణముడాయె । దండ । ధరునినికా యమునకు డేగనడిచె, ప్రాణ । ములు వ్యాధుకువిడచె । నాపద గువ్వలుగడిచె॥ తకిట, తధిగిణ, తధిగిణత, తధిగిణత॥ పర॥

గీ. కాన దైవంబుపై భక్తిగలిగినట్టి
వారి కేవిపత్తులురావు వచ్చెనేని
యరఘుడియలో దొలఁగు సందియంబులేదు
తలఁపగా పఖకధయే యుదాహారణము॥

బో. సుదర్శనదాస విరచితము.

ఆంజనేయస్తుతి.

రాగము—కాంభోజి—ఆదితాళము.

1 నన్ను నింక శోధించుటధర్మమా -నాదుపూర్వకర్మమా॥ హనుమా॥
2 పన్నగమీ పదపద్మయుగళము- భక్తిబూజించియు బహుదినములు గను - నన్ను జెందిన వ్యసనము బాపి కృపతోడ - నలువుగ మీను దర్శనమునిచ్చికాపాడకున్న నీకన్న -నాకున్నె వరయ్యయీభూమి -

లోపలదిశా—

పన్నశరణ్యప్రసన్నముగావిది యేమి- నేజేయుతప్పు
లన్నికెన్నక గ్రన్నననేలుమిసామి- భక్తవత్సల -
తన్నాదువిన్నపమున్నాలకింపుజితకామి - సహస్రకిరణ-
తపనతనయప్రియ సఖరిపుమదనా-అపరిమితసుగుణమునిగణసదనా-
దనుజవంశ - మదవిధ్వంస - దినకర - వినుతధైర్య - బహుళశౌ
ర్య - శుభకర - త్వన్నామసంకీర్తనమనెడ బాయ - కన్నెను జేసిన
గాని ఆంజనేయ ॥ నన్ను నింక ॥

3 శ్రీరామచంద్రభూషిత సచ్చరితా - చిత్సుఖానందసహితా-శ్రీరామ
4 స్థిరంబుగను దశరథభూపతికిని - ధరణిబుడుతయై బుట్టినగుణఖని
శ్రీరామ॥
5 సిద్ధసాధ్యప్రముఖ సురావళికిని - శ్రద్ధతోడ నభయమొసగి భువికిని
సేమమొప్ప విచ్చేసిసేవకుల - ప్రేమమీర బ్రోచినట్టి యినకుల
శ్రీరామ॥
6 చిరుతను బనుపుమనుచు గుసికసుతుడు - నరపతి దశరథుని నడుగ
నతడు - చిరతరముగ ననుపగను జనునపుడు - గురుతర విపిన
ముల గడచుచును గడు - జేవమీరిఎదిరించిన యాతాటక - జా
వఁగోలఁగూలదన్నిన విఘ్నకంటక॥ శ్రీరామ
7 చెన్నుమీరగాశికుడాచరించు - జన్నమున్నాతంబుసేతమంచు - నె
న్నిదుష్టవృత్తినినేగుదెంచు - నన్నరాంతకావళియొక్క సంచు - క్షీ
ణమానటుల గోదండము నెక్కుబెట్టి - బాణవృష్టిగురిపించి దైత్యు
లనుగొట్టి చెంతనున్న మునిగణములుబొగడ గాధేయు - డంతరం
గమున నుప్పొంగ సవనరక్షణసేయు॥ శ్రీరామ

8 చేరదీసిమౌని నాయకుడు నిటు - రారనాకుమార నేడుమిథిలకు -
గోరిపోదమంచు దోడుకొనిచన - దారిలోన రాతిరూపు కనుబడి
తాపసుండు మ గాతముడన్వర - తాపసుండు కోపముతోనిడు -
శాపదగ్ధమైయున్న యహల్యను - బ్రాపుగా బదరేణువుచేతను -
బడతిజేసి ధవుని జేర్చి ముదమొదవెనంగ - వడిగవచ్చి మిథిలఁజొచ్చి
జనకుడు ననంగదమునుని విలువిరువుమని సభనిడగ - దనకరమున
గొని శశిరవులడరగ - ధరణియెల్ల గిర గిర గిర గిర గిర గిరుమన
దిరుగగాను ఫెళ ఫెళ ఫెళ ఫెళ్ళని విరచిన - శ్రీరామ
9 మేరుసమాన ధీరవిశ్వాకార - మేదినీపుత్రికా హృదయానందకర
సారరహిత సంసారభారదూర - సజ్జనాఘ మానసాంబుజాతవి
హార - జానకి జాడను - మానుగ - దెప్పుని భానుకు - లేశుడు
వానర - రాజును - సరాళముగ ననుమతి దయసేయగ - బిరానము

ద్రికగొని శాఖామృగ - సంఘమంతయును దక్షిణజలనిధికి - రం గుమీర నుత్తరంబున నిలిపియట - భంగునం జలధిదాటి యల లం ఖిణిని - బొంగడంచి లంకాపట్టణము నట్టెజొచ్చిసాహసమున న ప్పట్ణంబెల్లద్రిమ్మరి వై - దేహిగానక నప్పుట్టిపడుచును వ్య - సనం బంది మదిగుందుచునొక యశోక - వనంబందు ఘోరరూపులైయు న్న - దైత్యసతులమధ్య నతులబుద్ధి రఘువరుదేవిని - వెతలుదీర హితవుమీర గనుగొని పీరలజంపం - గంబ - క్వంబిది - యనివె స - సరభసముగ నయనయుగమున సంపు - లంపుం - గుంపుల్గ్రి మ్మగ - సురపడినసురసతులు జనకజమదిగలంగ - గ్రుంపుం - డం చుం - దిట్టుచు - నిటుపరి - బరివిధములను భయమునుపరుపంగ గంపిం-చుంభూ-పుత్రిని-గనుగొని- గడురయముగ బహుముదమును జెలంగ - సకలక్షేమ-ములను రామ-పత్నికి - నొకటజెప్పి - ముడి నివిప్పి - ముద్రిక-జాలాప్రేమమెసగ - సీతకుమ్రొక్కి - సంతోష మునసొసగి - యచ్చోటువాసి విచక్షణుండవై యశోకవనము భం జించి - అక్షయాది దానవవరులనెల్లద్రుంచి - రాక్షసాధిపుడౌ రా వణాసురునిగాంచి - తక్షణంబ రామదూతనేనంచుపచించి - చారు లంత నీ-వాలముననగ్ని - జ్వాలనంటింప - గోలాహలముగ - సక లరక్క-సుల నందర జిందరవందరజేసియు - ప్రకటితంబులగు నిం డ్లను బండ్లను విండ్లను గాల్చియు - చారుతరమణిమయా - గార గోపురముల ప్రా-కారములనెల్ల భస్మీకారముగావించి యతి-సంబ ర-మందుచు నంబుధి-దాటివె-సంగపి-పుంగవు-లంగని రాము వ్య- సనమునణచి రఘువరునిదోశొనివచ్చి - మొనసి దనుజపురమపుడు వేగమజొచ్చి - జననిద్రోహి రావణునిజంపించి మహిమ - బెనగొ నంగ సీతాపతిగూర్చిన హనుమ ॥

కళ్యాణిరాగం—రూపకము.

1 మోసపోయ్యేవే మనసా ॥ మో॥

2 ఆశలనోడ నొక్కఫూబోడి । ననుసరించి నశించిరికోటి॥ మో॥

3 సుందరమైనట్టిచాన, దు । ర్గంధముశోధింప లోన, నవ
రంధ్రముగల బాన, నీ । కెందుకీయాసజగాన, మనస॥ మో॥

4 త్రాచుబాముండేటిపుట్ట, దండ । ధరుడు చేబూనిన పట్ట, తానె ॥
లేచి చరించు తోల్కట్ట, ఆత్మ । లేచిపోతె లాడలోట్ట మనస॥ మో

5 క్రిమిపులములగుంట, కడు । కిల్బిషములుండుపెంట, అతి
కామముపండెడిపంట, అంట । గానె తోడరునుతంట, మనస॥ మో

6 రేయిబవలు నీనోట, నుడువు । రాయపురీశుని పాట, సుబ్బ
రాయడుచెప్పిన మాట, విని । హాయిగనుండొక్కచోట, మనస ॥

శ్రీ రామచంద్రపరబ్రహ్మణేనమః.



ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన గ్రంథములు అనకాపల్లి విశాఖపట్టణం జిల్లా శ్రీ బాలాజీదాసు అండ్ కో. లకు వ్రాసిన వచ్చును.

1	కుశలవవిజయం	రు. 0-10-0
2	గయోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	ఇంద్రసభ లేక పుష్పహారవ	0-8-0
5	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీమాహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాకరవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కర్ణానందదాయిని (పద్యములు)	0-6-0
14	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2వ భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-6-0
18	యామునాచార్యచరిత్ర. సొంత్యాన అబ్బాయిగారివిరచితము	0-6-0
19	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి	0-4-0
20	వసంతయామినిస్వప్నము (నాటకము) డిటో	0-12-0
21	శశిరేఖా పరిణయము	0-8-0

...శాఖపట్న ...జిల్లా

...ం.

రు. 0-10-0

0-8-0

0-6-0

[illegible]-8-0

0-8-0

0-8-0

0-8-0

0-8-0

0-6-0

0-8-0

0-6-0

0-6-0

0-6-0

...లు) 0-6-0

0-6-0

0-6-0

...చరిత్రము 0-6-0

...చరిత్రము 0-[illegible]-0

...య్యశాస్త్రి 0-4-0

...టో 0-[illegible]-0

0-8-0